విశాలాంధ్ర

ప్రకాశం

బాపట్ల

బుధవారం 28 ఆగస్టు 2024 | 8 పేజీలు

ఉల్లంఘనలపై కొరడా

మద్యం సేవించి వాహనాలు నడిపేవారితో ప్రమాదాలు మరింతగా పెరుగుతున్నాయి. నిత్యం రోడ్డు ప్రమాదాల రూపంలో జరుగుతున్న మరణ మృదంగానికి మందుబాబులే కర్తలుగా మారుతున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిని అరికట్టేందుకు ప్రస్తుతం పోలీసులు తీసుకుంటున్న చర్యలు వారిని కట్టడి చేయలేకపోతున్నాయి. సాధారణంగా ట్రాఫిక్ రూల్స్ పాటించని కొందరు, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నప్పుడు పూర్తిగా ట్రాఫిక్ రూల్స్‌కు పంగనామాలు పెడుతున్నారు.

విశాలాంధ్ర - పొన్నలూరు : మద్యం సేవిస్తే తనకు మాత్రమే హానికరం, కానీ మద్యం మత్తులో వాహనాలతో సహా రోడ్లపైకి వస్తే ఇతరుల కుటుంబాలకు అది విషాదకరం. పోలీసులు ఎన్ని రూల్స్ పెట్టినా రోడ్లపైకి వాహనాలతో వచ్చే మందుబాబులకు బుద్ధిచెప్పలేక పోతున్నారు. అందుకే వారికి బుద్ధిచెప్పేందుకు ట్రాఫిక్ ఉల్లంఘనలపై కొరడా ఝుళిపించేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. రోజురోజుకు రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతుండటంతో ఇప్పటికే పోలీసులు చట్టాలకు అనుగుణంగా చర్యలు చేపడుతునే ఉన్నారు. నిత్యం శ్వాస నిర్ధారణ పరీక్షలు చేసి తాగి వాహనం నడిపే వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. పెద్దలు యువత, నిరక్షరాశ్యులు, అక్షరాశ్యులు ఇలా ఎవరైనా సరే ట్రాఫిక్ నిబంధనలు భేఖాతర్ చేస్తున్నారు. ఇలా ట్రాఫిక్ నియమాలను చులకనగా చూడటంతో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ప్రమాదాలను అరికట్టేందుకు పోలీసులు తనిఖీలను ముమ్మరం చేస్తున్నారు. నిత్యం తనిఖీలు నిర్వహించడం వాహన చోరులకు బ్రీతింగ్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేయడం చేపడుతున్నారు.

మొదట బుజ్జగింపులు ఆనక కఠిన చర్యలు

మద్యం సేవించి వాహనాలు నడిపే నిబంధనలను అతిక్రమించవద్దని పోలీసులు సూచిస్తున్నారు. మరి కొన్నిచోట్ల కుటుంబ సభ్యుల పైన ప్రమాణాలు సైతం చేస్తున్నారు. బెదిరించిన భయపెట్టిన తీరు మారకపోతే కేసులు నమోదు చేస్తామంటున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారి లైసెన్సులు వాహన పత్రాలను స్వాధీనం చేసుకుంటామన్నారు. మద్యం సేవించి ఒంటరిగా వాహనాలు నడుపుకుంటూ వెళితే వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేస్తానన్నారు. వ్యక్తులు వాహనంపై ఉంటే అందులో ఒకరు మద్యం సేవించకపోతే ఆ వ్యక్తి సొంత పూచికతతో వాహనాన్ని అప్ప జెప్తామన్నారు. ఆపై కోర్టులో హాజరు పరిచి జరిమానా లేదా జైలు శిక్ష విధిస్తున్నారు. మరికొన్ని సందర్భాల్లో జరిమానా, జైలు శిక్ష రెండు విధిస్తున్నారు.

విస్తృతంగా తనిఖీలు చేస్తున్నాం..

- ఎస్సై జి.గిరిబాబు

మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ ఉండడంతో ప్రమాదాలకు ఆస్కారం ఎక్కువగా ఉంటుంది. అందుకే మండల ముఖ్య కేంద్రాల్లో గ్రామాల్లో ఎప్పటికప్పుడు వాహనాలను నిశితంగా తనిఖీలు చేస్తున్నాం. మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే కేసు నమోదు చేసి కోర్టుకు తీసుకువెళుతున్నాం. కోర్టు నిర్ధారణ అనంతరం జరిమానాలతో పాటు జైలు శిక్ష సైతం విధించే అవకాశం ఉంది. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రయాణికులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని కోరుకుంటున్నాను..

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తాం

మంత్రులు బాల వీరాంజనేయస్వామి, రవి కుమార్

కూటమి ప్రభుత్వంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని రాష్ట్ర మంత్రులు డోలా బాలవీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మంగళవారం మార్కాపురం పట్టణంలోని 'మాధవి గ్రాండ్ ఇన్'లో ఏపీయూడబ్ల్యూజే విస్తృత స్థాయి సమావేశం జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎ.సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ పాలసీ ఇచ్చే విషయం, అందరికీ అక్రిడేషన్లు, ఇళ్లస్థలాలు సమస్యలను పరిష్కారం చేస్తామన్నారు. ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మాగుంట కుటుంబానికి జర్నలిస్టులకు మధ్య స్నేహ సంబంధమైన వాతావరణం ఉందన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి తాము సహకరిస్తామని అన్నారు. గత ప్రభుత్వంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తీవ్రంగా ప్రయత్నించినా ప్రభుత్వం నుంచి సహకారం లేదని రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు తెలిపారు.

- విశాలాంధ్ర-మార్కాపురం :

6 లో

సౌర విద్యుత్ వినియోగం పెరిగేలా చర్యలు తీసుకోవాలి

: కలెక్టర్

2 లో

ఎండుతున్న వరిపైర్లు

• సాగునీటికి రైతన్న ఎదురుచూపులు • ముఖం చాటేసిన మేఘాలు

విశాలాంధ్ర - రేపల్లె : వరిసాగుకు నీరు అందగపోవటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేపల్లె నియోజకవర్గంలోని నగరం, నిజాంపట్నం మండలాల్లో జులై నెలలో ఎద సాగు చేశారు. అయితే వచ్చే పోయే మోస్తారు వర్షాలకు మొలక మొలసి జానెడైనా సాగునీరు ఈ భూములకు అందకపోవటంతో రైతులు ఆరుగాలం శ్రమించి ఆశతో ఎద సాగు చేస్తే సాగునీరు అందక పైర్లు ఎండలకు మలమల మాడిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నదులలో సమృద్ధిగా సాగునీరు ఉన్నప్పటికీని ఆ నీటిని కాలువల ద్వారా చివరి భూములు వరకు చేరేలా సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు నిర్లక్ష్య ధోరణి అవలంభించడంతోనే ఇలాంటి గడ్డుకాలం సంభవిస్తుందని రైతులు వాపోతున్నారు. మా భూములను దుక్కులు దున్నుకొని సకాలంలో వరునాట్లు వేద్దామని వరి నారు మళ్లు పోసుకొని పెంచుకుని సిద్ధం చేసుకున్నప్పటికిని సాగునీరు అందించలేకపోవడం అధికారుల, ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి నిదర్శనం అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు మూడు రోజులలో సెప్టెంబర్‌లోకి అడుగుపెడుతున్నప్పటికీ సాగునీరు అందించలేకపోవడం అధికారుల నిర్లక్ష్యమా, ప్రభుత్వ పాలనాధిపతుల వైఫల్యమా అని రైతులు ఆవేదనతో ప్రశ్నిస్తున్నారు. అధిక దిగుబడి తీయాలంటే సకాలంలో వరి నాట్లు, సకాలంలో సాగునీరు అందిస్తే రైతులు అధిక దిగుబడులు తీసి భారతదేశంలో ఉన్న ప్రజానీకానికి ఆహారాన్ని అందించగలరు. సాగునీరు అందకపోతే కష్టాల ఊబిలోకి వెళుతున్నామని, సాగునీటి సమస్యలు గుర్తించి తమను ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అక్రమ రవాణా కట్టడి చేయాలి

- గంజాయి, మద్యం, ఇసుక తరలింపులపై నిఘా
- ప్రధాన కూడళ్లలో సీసీ కెమేరాలు ఏర్పాటు చేయాలి
- వేగవంతంగా కేసులు విచారణ చేయాలి
- నిబద్ధతతో విధులు నిర్వహించాలి
- నిర్లక్షం వహిస్తే చర్యలు తప్పవు
- సిబ్బందికి ఎస్పీ తుషార్‌డూడీ దిశానిర్దేశం

విశాలాంధ్ర - బాపట్ల : గంజాయి, మద్యం, ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడీ పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పోలీస్ అధికారులతో ఎస్పీ క్యాంప్ కార్యాలయ సమావేశ హాలులో మంగళవారం నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో గంజాయి, ఇసుక, మద్యం అక్రమ రవాణాను కట్టడి చేయడానికి తీసుకోవలసిన చర్యల, కేసుల దర్యాప్తు వేగవంతం, రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి తీసుకోవలసిన చర్యలు, మిస్సింగ్ కేసులను ఛేదించే విధానంపై ఎస్పీ పోలీస్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో వ్యవహరిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలన్నారు. శాంతి భద్రతలను పరిరక్షిస్తూ ప్రజలకు మెరుగైన సేవలను అందించాలన్నారు. ప్రతివారం ప్లాన్ ఆఫ్ యాక్షన్‌ను పటిష్టంగా అమలు చేయాలన్నారు. గంజాయి, మద్యం అక్రమ రవాణాను కట్టడి చేసేందుకు విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా వాహన తనిఖీలను నిర్వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో వాహన తనిఖీలు, లాడ్జిలు, హోటల్‌లు, దాబాలు, రెస్టారెంట్లను తనిఖీలు చేయడం వల్ల ఆర్థిక నేరాలు తగ్గే అవకాశం ఉంటుందని, నేరాలకు పాల్పడిన, పాల్పడే అవకాశం ఉన్న నేరస్తులను గుర్తించవచ్చునని సూచించారు. బహిరంగ ప్రదేశాలలో, నిర్మానుష్య ప్రాంతాలలో పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ , రేపల్లె, బాపట్ల డిఎస్పిలు టి.మురళీకృష్ణ , జి.రామాంజనేయులు, సీసీఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, ఏఆర్ డిఎస్పి ఎస్.చంద్రమోహన్, ఎస్.బి సిఐ జి.నారాయణ, డిసిఆర్బి సీఐ బాలమురళీకృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించండి

గురుకుల పాఠశాల విద్యార్థులకు అస్వస్థత

వైద్య సదుపాయాలపై మంత్రి 'డోలా' ఆరా

కలెక్టర్, అధికారులకు సూచనలు

విశాలాంధ్ర-ఒంగోలు : కాకినాడ జిల్లా ఏలేశ్వరం గురుకుల పాఠశాల విద్యార్థుల అస్వస్థత ఘటనపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి విచారం వ్యక్తం చేశారు. ఘటనపై కాకినాడ జిల్లా కలెక్టర్, అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకుని విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి ఆదేశించారు. ఘటనపై ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులంతా క్షేమంగా ఉన్నారని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు.

విద్యుత్ సమస్యను పరిష్కరించిన రజ్జబ్ బాషా

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధిషేక్ రజ్జబ్ బాషా ఆధ్వర్యంలో విద్యుత్ సమస్యను పరిష్కరించడం జరిగింది. మండల పరిధిలోని కోవిలంపాడు గ్రామ పంచాయతీ, కోవిలంపాడు గ్రామం టౌన్ ఫీడర్ గత నాలుగు రోజుల నుండి విద్యుత్ సమస్యతో అంతరాయం ఏర్పడడం జరిగింది. ఈ సమస్యను విద్యుత్ అధికారి ఏఈ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఏఈ వెంటనే స్పందించి మరమ్మతులు చేపించడం జరిగింది. విద్యుత్ శాఖ సిబ్బంది షిఫ్ట్ ఆపరేటర్ సంగిశెట్టి సుబ్బారావు, లైన్ మాన్ షఫీ స్వయంగా పోల్స్‌ని పరిష్కరించారు. ఒంగోలు పార్లమెంట్ అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్ బాషా ట్రాక్టర్‌ను తెప్పించి దగ్గరుండి అధికారాలకు తెలియచేసి, సిబ్బందితో పని చేపించారు. ఎంపీటీసీ గొను వెంకటేశ్వర్లు మరియు గ్రామస్తులు సహాయం అందించారు. ఈ సందర్భంగా స్థానికులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

హెల్మెట్ ధరించండి - ప్రాణాలు రక్షించుకోండి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ప్రతి ఒక్క టూవీలర్ వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రాణాలు రక్షించుకోవాలని సీఎస్‌పురం ఎస్ఐ డి.ప్రేమ్‌కుమార్ కోరారు. మంగళవారం సీఎస్‌పురంలోని బస్టాండ్ సెంటర్‌లో హెల్మెట్ ధరించి వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క టూవీలర్ దారుడు హెల్మెట్ దరిస్తే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చుని కావున ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలన్నారు. అదే విధంగా ఫోర్ వీలర్ వాహనదారులు కూడా తప్పనిసరిగా లైసెన్సు కలిగివుండి సీటుబెల్టు ధరించాలన్నారు. టూవీలర్ వాహనదారులు మితిమీరిన వేగంతో వెళ్తూ ఇద్దరికి మించి ప్రయాణించవద్దని సలహా ఇచ్చారు. ఎస్ఐ బస్టాండ్ సెంటర్‌లో హెల్మెట్ ధరించి ర్యాలీ అనంతరం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది హెడ్ కానిస్టేబుళ్లు ప్రసాద్, వెంకటేష్, రామకృష్ణ పాల్గొన్నారు.

సౌర విద్యుత్ వినియోగం పెరిగేలా చర్యలు తీసుకోవాలి

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-ఒంగోలు : సౌర విద్యుత్ వినియోగం పెరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఈ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 'పి.ఎం. సూర్య ఘరముఫ్ బిజిలీ పథకం అమలుపై మంగళవారం సంబంధిత అధికారులతో ప్రకాశం భవనంలో ఆమె జిల్లా స్థాయి కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ పథకం యొక్క ఉద్దేశము, లక్ష్యాలు, గృహాలు, కార్యాలయాలు, పరిశ్రమలలో సౌరవిద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేసే విధానం, అందుబాటులోకి తెచ్చేందుకు అనుసరించాల్సిన విధానాన్ని అధికారులు ఈ సందర్భంగా కలెక్టర్కు వివరించారు. కాగా, ప్రస్తుతం జిల్లాలో సౌర విద్యుత్ వినియోగ పరిస్థితి, విస్తృత స్థాయిలో వినియోగంలోకి తెచ్చేందుకు ఉన్న అవకాశాలపై ఆమె ఆరా తీశారు. ఈ దిశగా ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించాలని వారికి దిశా నిర్దేశం చేశారు. సౌర విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం ద్వారా కలిగే ఆర్థిక ప్రయోజనాలను, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ గురించి కూడా ప్రజలకు వివరించాలని కలెక్టర్ చెప్పారు. దీనిపై ఏ.పి.పి.డి.సి.ఎల్. ఎస్.ఈ. సత్యనారాయణ మాట్లాడుతూ మన జిల్లాలో టంగుటూరు మండలంలోని తూర్పునాయుడుపాలెం, తాళ్లూరు మండలంలోని తూర్పుగంగవరం, పామూరు మండలంలోని కంభాలదిన్నె, మార్కాపురం మండలంలోని వేములకోట, జరుగుమల్లి మండలంలోని పాలేటిపాడు గ్రామాలను ఈ పథకం క్రింద మోడల్ గ్రామాలుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ఈ గ్రామాలలో - సత్వరమే సౌర విద్యుత్ వ్యవస్థను విస్తృత స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాలపైనా వీటిని ఏర్పాటు చేయాలని, అగ్రికల్చర్ ఫీడర్స్ మరియు మిక్స్ ఫీడర్స్‌నూ సౌర విద్యుత్ పథకాన్ని వేడంగా అమలులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లబ్ధిదారులకు సబ్సిడీ డబ్బులు కూడా త్వరగా జమ అయ్యేలా బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. ప్రతి పదిహేను రోజులకు ఒకసారి తాను ఈ పథకంపై సమీక్షిస్తానని చెప్పారు.

జగన్ హయాంలో డిస్కంల అప్పులు తీర్చేందుకు మళ్లీ అప్పులు

విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర - అద్దంకి : జగన్ మోహన్ రెడ్డి పాలనలో విద్యుత్ వ్యవస్థ సర్వనాశనం అయ్యిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మంగళవారం మంత్రి గొట్టిపాటి పత్రిక ప్రకటన ద్వారా మాట్లాడుతూ జగన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాల కారణంగా డిస్కంల పనితీరు దారుణంగా పడిపోయిందని తెలిపారు. గడిచిన ఐదేళ్లలో కాలంలో డిస్కంల అప్పులు అంతకంతకు పెరిగాయని ఆరోపించారు. డిస్కంల అప్పులు పేరు చెప్పి కరెంటు బిల్లులు పెంచి జగన్ రెడ్డి ప్రజల రక్తం తాగారని మండిపడ్డారు. నాడు చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఐదేళ్లలో ఒక్కసారి కూడా కరెంట్ బిల్లులను పెంచింది లేదని అన్నారు. అయితే జగన్ రెడ్డి మాత్రం ఐదేళ్ల కాలంలో 9 సార్లు విద్యుత్ చార్జీలను పెంచారని దుయ్యబట్టారు. డిస్కంల పేరు చెప్పి జగన్ విద్యుత్ చార్జీలు పెంచినా డిస్కంలకు ఒరిగింది ఏమీ లేదని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. అంతేగాకుండా వైసీపీ హయాంలో అప్పులు 79 శాతం పెరిగినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం అప్పు తెస్తే కానీ నడపలేని స్థితిలో డిస్కంలు ఉన్నాయని మంత్రి గుర్తు చేశారు. గత ప్రభుత్వం చెల్లించాల్సిన సబ్సిడీలు, ఇతర మొత్తాలు కలిపి ఇప్పటికి రూ.34,954 కోట్లను బకాయిలుగా ఉన్నాయని తెలిపిన మంత్రి వైసీపీ ఏలుబడిలో డిస్కంల అప్పులు కట్టడానికి మళ్లీ మళ్లీ అప్పులు చేశారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గతంలో ఉన్న పరిస్థితిని మార్చే దిశగా అడుగులు వేస్తున్నామని మంత్రి రవి కుమార్ పేర్కొన్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత డిస్కంల పనితీరు దారుణంగా పడిపోయిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. వాటి పని తీరు ఆధారంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రేటింగ్ లో కూడా మన డిస్కంలు 'ఏ' నుంచి బీ,సీ,డీ కేటగిరిలకు పడిపోయినట్లు గుర్తు చేశారు. రేటింగ్ పడిపోవడంతో అప్పులపై వడ్డీ రేటు కూడా పెరిగిందని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన సమయంలో కూడా చంద్రబాబు నాయుడు విధానపరమైన నిర్ణయాల కారణంగా డిస్కంల పనితీరులో 'ఏ' రేటింగ్ ఉండేవని గుర్తు చేశారు. విభజన సమయంలో ఏపీ చాలా ఇబ్బందులు ఎదుర్కొంది.. సవాళ్లు మనకు కొత్తేమీ కాదని అన్నారు. విద్యుత్ వ్యవస్థను పటిష్టం చేయడంలో చంద్రబాబు నాయుడు కు మంచి ట్రాక్ రికార్డ్ ఉందని చెప్పారు. సీఎం ఇప్పుడు విద్యుత్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు తెలిపారు. త్వరలోనే అప్పులను తగ్గించి, డిస్కంలను గాడిలో పెట్టేలా చర్యలు చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ రేటింగ్ లో ఏ ప్లస్ కోసం తాము ఆరాటపడమని తెలిపిన ఆయన, మా పనికి తగ్గ ఫలితాలు రానున్న రోజుల్లో ప్రజలు చూస్తారని వివరించారు. ఎట్టిపరిస్థితిల్లో కూడా ప్రజల మీద అధిక భారం వేసే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు.

విద్యుత్ సిబ్బంది పనితీరు మార్చుకోవాలి

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలో పనిచేస్తున్న కొందరు విద్యుత్ సిబ్బంది పనితీరు మార్చుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. మండల విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సరైన అధికారి లేకపోవడంతో విద్యుత్ శాఖ పనితీరు అస్తవ్యస్తంగా తయారయ్యిందని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యలు పరిష్కరించాల్సిన ఏఈ నిర్లక్ష్యపు సమాధానాలు చెబుతూ చేద్దాం చూద్దాం అనే దాటవేత ధోరణి అవలంబిస్తున్నాడని అంటున్నారు. అనేక సార్లు ఉన్నతాధికారుల దృష్టికి మండల సమస్యలు తీసుకువెళ్లినా పరిష్కారానికి నోచుకోవడం లేదని వాపోతున్నారు. ఆ శాఖలో చిన్న సమస్య తలెత్తినా పరిష్కరించే నాథుడే కరువయ్యాడు. మంగళవారం బోగనంపాడు సర్పంచ్ సత్య కుమార్ కాలనీలో వేలాడే తీగలను ఫోటో తీసి సరిచేయాలని విద్యుత్ ఏఈ దృష్టికి తీసుకు రాగా నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారని అనేక సార్లు స్థానిక సిబ్బంది దృష్టికి తీసుకు వెళ్లినా పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆ శాఖ ఏఈ పనితీరు మార్చుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. కావునా ఉన్నతాధికారులు స్పందించి సిబ్బంది పనితీరు మెరుగు పరిచేవిధంగా చూడాలని తమ దృష్టికి వచ్చిన విద్యుత్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



హెల్మెట్ తప్పనిసరి

సీఐ హజరత్తయ్య

విశాలాంధ్ర-సింగరాయకొండ : ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తికి హెల్మెట్ తప్పని సీఐ హజరత్తయ్య అన్నారు.మండల కేంద్రంలో మంగళవారం హెల్మెట్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సింగరాయకొండ పోలీస్ స్టేషన్ వద్ద నుండి బస్టాండ్ మీదుగా కందుకూరు రోడ్డు వరకుహెల్మెట్ ధరించి పోలీసులు బైక్ ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో సీఐమాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ వుంటే ప్రాణాలకు రక్షణ అన్నారు. రోడ్డు ప్రమాదంలో కుటుంబ పెద్ద కోల్పోయిన కొన్ని కుటుంబాలు రోడ్డున పడ్డాయి అన్నారు.అతి వేగంగా వెళ్ళడం వలన ప్రాణాపాయం వుందన్నారు.ఈ కార్య క్రమంలో ఎస్ఐ మహేంద్ర సిబ్బంది కొంతమంది యువకులు వున్నారు.

హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి

ఎస్ఐ వై నాగరాజు

విశాలాంధ్ర-ముండ్లమూరు : వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయడం ద్వారా అనుకోకుండా జరిగే ప్రమాదాలలో ప్రాణాలు నిలబెట్టుకోవాలని ఎస్సై వై నాగరాజు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద అద్దంకి దర్శి ప్రధాన రహదారిలో మంగళవారం సాయంత్రం హెల్మెట్ ధరించడంపై వాహన దారులకు అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఆయన మాట్లాడుతూ వాహన దారులు ఇంటి నుండి బయలుదేరిన సమయంలో హెల్మెట్ ధరించడం మర్చిపోవద్దన్నారు. ఒక్కో సమయంలో కొద్దిపాటి ప్రమాదానికే తలకు దెబ్బ తగిలితే ప్రాణాలు పోయే ప్రమాదం ఉందన్నారు. ప్రాణాలు కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

సీఐ భీమానాయక్‌కు మన్నం రమణయ్య అభినందనలు

విశాలాంధ్ర-పామూరు : నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన ఎం భీమానాయక్‌ను మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, టిడిపి హై కోఆర్డినేటర్ గోళ్ళ వీరబాబులు మంగళవారం సర్కిల్ కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సిఐ భీమానాయక్‌ను శాలవతో సత్కరించి అభినందించారు.

మహిళల ఆరోగ్యంతోనే సమాజానికి మేలు

ఎస్పీ దామోదర్

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రజా శ్రేయస్సు కొరకు అహర్నిశలు పనిచేసే పోలీస్ సిబ్బంది ఆరోగ్యమే సంరక్షణే ధ్యేయంగా ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ఒంగోలు పట్టణంలోని పలు హాస్పిటల్స్ వారి సహకారంతో మంగళవారం జిల్లా పోలీస్ కళ్యాణ మండపంలో మహిళా పోలీసు సిబ్బంది, హోమ్ గార్డ్స్ వారి కుటుంబ సభ్యులకు, డీపీఓ మహిళా సిబ్బంది, సచివాలయ మహిళా పోలీసులకు ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెగా మెడికల్ క్యాంపులో ఈ మెడికల్ క్యాంపులో కాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్, గైనకాలజీ, కార్డియాలజీ, ఆర్థోపెడిక్, డెర్మటాలజీ, డెంటల్,ఆప్తమాలజీ, పీడియాట్రిక్, షుగర్, థైరాయిడ్, న్యూరో, జనరల్ సర్జరీ, బిఎండి టెస్ట్,ఈసీజీ, జనరల్ మెడిసిన్, మొదలైన విభాగాలకు చెందిన నిపుణులైన డాక్టర్లు బృందంచే 263 మహిళా సిబ్బందికి పలు వైద్య పరీక్షలు నిర్వహించి, తగిన చికిత్స చేసి ఉచితంగా మెడిసిన్ అందించారు. మహిళలకు వచ్చే సెర్వికల్, గర్భాశయ మరియు ఇతర క్యాన్సర్ లక్షణాలు, తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు, హెచ్‌పీవీ వ్యాక్సిన్ గురించి డాక్టర్ ప్రతిమా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో పోలీస్ సిబ్బంది వారి ఆరోగ్య ప్రాధాన్యత కంటే ప్రజా భద్రతకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని, మహిళలు ఏదైనా ఆరోగ్య సమస్య వచ్చినా కుటుంబ సభ్యులు బాధపడతారని గోప్యంగా ఉంచుతారని కావున ఏదైనా ఆరోగ్య సమస్య వస్తే నిర్లక్ష్యం చేయరాదని, వెంటనే తగిన వైద్యం చేయించుకోవాలని సూచించారు. సిబ్బంది వారి ఆరోగ్య సంరక్షణ పట్ల తగినంత శ్రద్ధ వహించాలని, ఈ ఉచిత మెడికల్ క్యాంపు లో వారి ఆరోగ్య సమస్యలపై వైద్య పరీక్షలు చేయించుకుని తగిన చికిత్స తీసుకొని జీవితంలో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే వారి కుటుంబం మరియు సమాజం బాగుంటుందని, మహిళా సిబ్బంది సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలియజేశారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి సహకరించి భారి స్థాయిలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేపించుకున్న సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఉచిత మెగా వైద్య శిబిరానికి పిలువగానే వచ్చిన వైద్య బృందానికి జిల్లా ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్ ఐ.డి కార్డు ద్వారా 3 సంవత్సరాలు వరకు రూ.100 విలువ గల ఓ.పి ద్వారా తమ హాస్పిటల్‌లో చూపించుకునే సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు శ్రీరామ్ హాస్పిటల్ వారు గత మెడికల్ క్యాంప్‌లో తెలియజేసి ఉండగా వెంకట రమణ హాస్పిటల్ వారు పోలీస్ ఐ.డి కార్డు ద్వారా 3 సంవత్సరాలు ల్యాబ్ టెస్ట్ లపై 30శాతం, కంటి అద్దాలపై 25శాతం రాయితీలు, అలాగే ఆస్టర్ రమేష్ హాస్పిటల్ వారు డాక్టర్ కన్సల్టేషన్ పైన 50శాతం డిస్కౌంట్, యూనిట్‌లో చేసే ల్యాబ్ పరీక్షల పైన 25శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు ఈ మెడికల్ క్యాంపులో తెలిపారు. ప్రసాద్ హాస్పిటల ఈ మెడికల్ క్యాంపులో ఉచితంగా మందులను అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌పి (అడ్మిన్) కె.నాగేశ్వర రావు, ఏఆర్ ఏఎస్‌పి అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, తాలూకా సిఐ అజయ్ కుమార్, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, రమణారెడ్డి, సీతారామరెడ్డి, పోలీస్ యూనిట్ డాక్టర్ భానుమతి, ఆస్టర్ రమేష్ హాస్పిటల్ డాక్టర్లు ప్రతిమా, ఆంజనేయులు రెడ్డి, భారతి కొల్ల వెంకట రవీంద్రారెడ్డి, మువ్వల జోత్స్న, శ్యామసుందరి, మన్నం వీరయ్య చౌదరి హాస్పిటల్ డాక్టర్ వీరయ్య చౌదరి (స్టేట్ వైస్ ప్రెసిడెంట్, ఐ. హెచ్ ఏ అండ్ జాయింట్ సెక్రెటరీ ఆఫ్ ఏపీ నర్సింగ్ హోమ్ అసోసియేషన్), వెంకట రమణ హాస్పిటల్ డాక్టర్లు సుబ్రహ్మణ్యేశ్వరి, సందీప్, ప్రసాద్ హాస్పిటల్ డాక్టర్లు జయ శేఖర్, త్రిలోచన్ సాయి, మహేష్ స్పయిన్ సెంటర్ డాక్టర్ దివ్య వారి సిబ్బంది 104 వాహన సిబ్బంది పాల్గొన్నారు.

మాచర్లలో దాడిపై బుద్దా వెంకన్న ఫిర్యాదు

విశాలాంధ్ర-నరసరావుపేట: మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మాచర్లలో ఎన్నికల పర్యవేక్షణ కోసం టీడీపీ నాయకులు బుద్దా వెంకన్న, బొండా ఉమా మాచర్ల వెళ్లారు. వారు ప్రయాణిస్తున్న కారుపై వైసిపి నాయకులు రాడ్లు, కర్రలతో దాడిచేశారు. దీంతో బుద్దా వెంకన్న, బొండా ఉమాలు ప్రాణాలు అరచేతిలో పెట్టు కొని పారిపోయి వచ్చారు. ఈ సంఘటనపై అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని బుద్దా వెంకన్న అన్నారు. మంగళవారం బుద్దా వెంకన్న టిడిపి నాయకులతో కలసి పల్నాడు జిల్లా కార్యాలయానికి వచ్చి నాటి సంఘటనపై ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2020లో మా నాయకులు చంద్రబాబు నాయుడు చెబితేనే నేను, బొండా ఉమా మాచర్లకి వెళ్ళాము. మాపై పిన్నెల్లి బ్రదర్స్ ఆకారణంగా దాడి చేశారు. ఈదాడిలో పాత్రధారి మాజీ మున్సిపల్ ఛైర్మన్ తురకా కిషోర్, సూత్రధారి పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి. మా కారుపై పెద్ద పెద్ద రాళ్లతో కొట్టి మాపై దాడి చేసిన వ్యక్తికి పిన్నెల్లి మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ పదవి ఆఫర్ చేశారు. ప్రజల్ని భయ భ్రాంతులకు గురి చేయడానికి మాపై దాడి ఒక సంకేతం... అసాంఘిక కార్యకలాపాలు అడ్డాగా మాచర్లని పిన్నెల్లి తయారు చేశారు. మాపై దాడి చేసినప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టిం చుకోలేదు. అధికారం ఉంటే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి...లేకపోతే పిల్లి రామకృష్ణారెడ్డి. మమ్మల్ని చంపడా నికి పిన్నెల్లి పథకం వేశారు. మాపై దాడి కేసులో పిన్నెల్లి మొదటి ముద్దాయి. అన్ని ఆలోచించే ఈ కేసు పెట్టాను. ఈ కేసులో నీకు శిక్ష పడే వరకూ నేను పోరా డుతానని బుద్దా వెంకన్న అన్నారు. అధికారం ఉంది కాబట్టి అప్పుడు పిన్నెల్లి తప్పించుకున్నాడు మాపై దాడి చేసి ఆ వీడియో క్లిప్పింగ్స్ కూడా వారే బయటకు వది లారు అప్పటి ఎస్పికి ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టిం చుకోలేదు. పవర్ ఉంటే ఒకలా పవర్ లేకపోతే ఒకలా ఉంటారు. పిన్నెల్లి అనే వాడు ఒక పిల్లి లాంటోడని అన్నారు. ఒక మంచి పని కోసం మమ్మల్ని చంద్రబాబు మాచర్లకి పంపారు. పిన్నెల్లి బ్రదర్స్ ప్రజాస్వామ్యంలో తిరగడానికి అనర్హుడు. పిన్నెల్లి దుర్మార్గాలను ఇప్ప టికైనా పూర్తిగా అణచివేయాలని కోరుతున్నామన్నారు.

బ్యాంక్ మేనేజర్ నిర్లక్ష్యంతో రైతులకు అధిక వడ్డీలు

విశాలాంధ్ర-శావల్యాపురం : బ్యాంక్ మేనేజర్ నిర్లక్ష్య ధోరణి కారణంగా శావల్యాపురం మండలం వేల్పూరులోని స్టేట్ బ్యాంక్ నందు పంట రుణాలు తీసుకొన్న రైతులు అధిక మొత్తంలో వడ్డీలు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. వివరాలలోని వెళితే 2023-24 ఆర్థిక సంవత్సరంలో వేల్పూరుకు చెందిన 205 మంది రైతులు గ్రామంలోని స్టేట్ బ్యాంక్ నందు పంటరుణాలు తీసుకొన్నారు. ఏడాది గడవక ముందే తీసుకొన్న రుణాలకు ఇటీవల వడ్డీలు చెల్లించి రుణాలు రెన్యువల్ చేయాలని బ్రాంచ్ మేనేజర్‌ను కోరారు. బ్రాంచ్ మేనేజర్ రైతుల వద్ద వడ్డీలైతే కట్టించు కొన్నాడే గానీ రుణాలను రెన్యువల్ చేయకుండా వదిలే శాడు. దాంతో రైతులు 60పైసలు వడ్డీ కట్టాల్సి ఉండగా 90పైసలు పైబడి వడ్డీ కట్టాల్సిన పరిస్థితి వచ్చింది. దాంతో పాటు ఏడాదిలోపు రుణాలు చెల్లించిన రైతులకు కేంద్ర ప్రభుత్వం అందించే 33 పైసలు వడ్డీ రాయితీని కూడా రైతులు నష్టపోయారు. అంతలో బ్యాంక్ మేనేజర్ కూడా బదిలీకావడంతో రైతులకు ఏంచేయాలో అర్థంకాని పరిస్థితి నెలకొంది. కొందరు రైతులు స్టేట్ బ్యాంక్ రీజినల్ ఆఫీస్ టోల్ ఫ్రీ నెంబర్‌కి ఫోన్ చేసి ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోలేదని రైతులు వాపోతున్నారు. రైతులు కొత్తగా వచ్చిన బ్రాంచ్ మేనేజర్ను కలువగా రీజినల్ అధికారులకు విషయాన్ని తెలియజేశామని, వారి ఆదేశాల మేరకు తదు పరి చర్యలు తీసు కొంటామన్నారు. బ్యాంక్‌లోని సిబ్బంది కూడా ఖాతాదారులతో ఇష్టానుసారంగా వ్యవహరి స్తున్నారని, వివిధ సేవల నిమిత్తం బ్యాంక్‌కి వెళ్ళిన ఖాతాదారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారని స్థానికులు వాపోతు న్నారు. బ్యాంక్ ప్రక్కనున్న ఏటీఎం మిషన్ మరమ్మత్తులకు గురై మూడునెలలు గడుస్తున్నా ఇంతవరకు పట్టిం చుకోక పోవడంతో నగదు తీసుకోనేందుకు ఖాతాదారులు ఇబ్బందులు పడుతున్నారని, బ్యాంక్ ఖాతాలో రోజుకు రూ.50 వేల కంటే ఎక్కువ నగదును తీసుకోవడానికి వీలులేదని నిబంధనలు పెడుతున్నారని ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంక్ ఉన్నతాధికారులు ఇప్ప టికైనా ఖాతాదారులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

పంట నమోదు తప్పనిసరి - ఏవో

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండల వ్యవసాయ అధికారిని కె బుజ్జిబాయ్ టూర్ డైరీలో భాగంగా కంభంపాడు మరియు తంగిరాల పల్లి గ్రామాలను మంగళవారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా భాగంగా కంభంపాడులో ప్రస్తుతం జరుగుతున్నటువంటి ఈ పంట నమోదు కార్యక్రమంలో పాల్గొని గ్రామ ఉద్యాన సహాయకునికి మరియు గ్రామ రైతులతో మాట్లాడుతూ పంట నమోదు పంట వేసిన ప్రతి ఒక్క రైతు కచ్చితంగా మీ గ్రామంలోని రైతు సేవా కేంద్రం నందు గల వ్యవసాయ ఉద్యాన సహాయకులచే తప్పనిసరిగా చేపించుకోవాలని పంట నమోదు చేయించుకుంటే మాత్రమే ఫసల్ బీమా మరియు ఇన్పుట్ సబ్సిడీ వంటివి లబ్ధి చేకూరుతాయని తెలియజేశారు. అనంతరం కంభంపాడు నందు గల ఎరువుల దుకాణం యందు పరీక్ష కొరకు నమూనాలను సేకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కంభంపాడు, తంగిరాలపల్లి వ్యవసాయ, ఉద్యాన సహాయకులైన వస్త్రం నాయక్, జిలాని మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

పనుకుమడుగులో 'పీఎం జన్మన్'

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలంలోని పనుకుమడుగు చెంచుగూడెం నందు పీఎం జన్మన్ కార్యక్రమంనకు మండల నోడల్ ఆఫీసర్ అయినటువంటి దోర్నాల మండల పరిషత్ అధికారి ఎం.నాసర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమ మునకు ముఖ్య అతిథిగా అయినటువంటి ప్రాజెక్టు హార్టికల్చర్ ఆఫీసర్ కే ధనుంజయ్ మాట్లాడుతూ పీఎం జన్మన్‌లో భాగంగా గిరిజనులకు 11 రకాల అందరికీ పక్కా ఇల్లులు, ప్రతి ఇంటికి మంచి నీటి కొళాయి, గ్రామ గ్రామానికి రహదారులు, ప్రతి ఇంటికి విద్యుత్తు, అందరికీ విద్య నాణ్యమైన విద్య, నైపుణ్య వికాసం, అందరికీ ఆరోగ్యం, అందరికీ పౌష్టిక ఆహారం, జీవనోపాదులను మెరుగుపరచటం, ప్రచార సాధన సౌకర్యాలు కల్పించటం మొదలగు అటువంటి గురించి వారికి తెలియజేయడం జరిగినది. అదేవిధంగా మండల ప్రజా పరిషత్ అధికారి అయినటువంటి ఎం నాసర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి 11 రకాలను అందించే మౌలిక సదుపాయాల అన్నింటిని మండలంలోని చెంచు గూడెంలోని చెంచులకు అందరికీ అందే విధంగా చేస్తానని చెంచు ప్రజలకి తెలియజేయడం జరిగినది. ఐటిడిఎంజిఎన్ఆం ఇఎస్ సాంకేతిక సహాయకులు షేక్ లాల అహ్మద్ మేజర్ పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు వెలుగు కోఆర్డినేటర్ కొండే పోగు మోహన్ సచివాలయం 4 సిబ్బంది ఆదర్శ ఎన్జీవో కరుణాకర్ మొదలగు వారు పాల్గొనడం జరిగినది.

ఘనంగా ఆకుపాటి నోహిత్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పామూరు : పట్టణ రెండవ ఎంపిటిసి డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ కుమారుడు ఆకుపాటి నోహిత్ జన్మదిన వేడుకలు ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. నోహిత్ నాలుగవ జన్మదినం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు చేయించి, తదుపరి దేవస్థాన చైర్మన్ కార్యాలయమునకు కార్యనిర్వహణాధికారి గిరి రాజు నరసింహ బాబు సమక్షంలో వాటర్ ఫ్రిజ్ సమర్పించారు, ఈ సందర్భంగా వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని ఆదినారాయణ, వెంకట్రావులు దాత ఆకుపాటి వెంకటేష్ ను అభినందించి తీర్థ ప్రసాదములు అందజేశారు. అనంతరంనెల్లూరు జిల్లా ఏ.ఎస్ పేట దర్గాలో ప్రత్యేక పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంల్లో ఆకుపాటి వెంకటేష్ కుటుంబ సభ్యులు, మిత్ర బృందం పాల్గొన్నారు.

మొక్కులు తీర్చుకునేందుకు కదలిన మంత్రులు

విశాలాంధ్ర-తర్లుపాడు : ఎన్నికలకు ముందు ఉమ్మడి ప్రకాశంలోని ఎమ్మెల్యేలు అందరూ పశ్చిమ ప్రకాశంలోని ప్రసిద్దిగాంచిన తర్లుపాడు మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలో వెలసిన హజ్రత్ ఖాసిం స్వామి దర్గాలో మార్కాపురం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మొక్కుబడి కార్యక్రమాన్ని భారీ స్థాయిలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రు లైన గొట్టిపాటి రవి, డోల శ్రీ బాల వీర ఆంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్, చీరాల ఎమ్మెల్యేఎం ఎం కొండయ్య, ఎర్రగొండపాలెం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరి క్షన్ బాబు, దామచర్ల సత్య పలువురు నాయకులు, తర్లుపాడు మండల టిడిపి కన్వీనర్ ఉడుముల చిన్నపరెడ్డి, మాజీ జెడ్పిటిసి రావి భాషాపతి రెడ్డి, మండల సింగిల్ విండో మాజీఅధ్యక్షుడు టి వెలుగొండ రెడ్డి, టిడిపి యూత్ నాయకులు కందుల విఘ్నేష్ రెడ్డి, కందుల రోహిత్ రెడ్డి, రావి చందు తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన

విశాలాంధ్ర-సింగరాయకొండ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశముల మేరకు సింగరాయకొండ మండలంలోని ద్యాప్యు లీడ్ ఎన్జీవో - మదర్ ల్యాండ్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం నాడు సింగరాయ కొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లోవిద్యార్థినీ విద్యార్థులకు “మీకు తెలుసా?” హెచ్.ఐ.వి/ఎయిడ్స్‌పై అవగాహన, ఇంటెన్సిఫైడ్ ఐఇసి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మదర్ ల్యాండ్ సొసైటీ ప్రాజెక్ట్ మేనేజర్ ఆర్.శ్రీనివాసరావు మాట్లాడుతూ హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత, చిన్న చూపు చూడకుండా ఎలాగా సమాజములో కలసి మెలసి ఉండాలనీ, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఎ ఆర్ టి మందులు, ఎపి సాక్స్ యాప్ , టోల్ ఫ్రీ నెంబర్ 1097 గుర్చి వివరించారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.హరేరామ్ మాట్లాడుతూ పిల్లలు చెడు వ్యసనాలకు లోనై వారి బంగారు భవిష్యత్తు ను చిద్రం చేసుకోవద్దని, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ గురించి సామాజిక మాధ్యమాలైన ఇన్స్టాగ్రామ్ , ఫేస్బుక్ లాంటి వాటి ద్వారా అవగాహన పెంచుకొని సక్రమమైన మార్గంలో జీవించాలని తెలియజేసారు. పాఠశాల ఎనిమిది, తొమ్మిది, పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులు, మదర్ ల్యాండ్ సొసైటీ సిబ్బంది కె.నాగమణి, ఎ.సుభాషిణి, ఎమ్. వెంకటరావు పాల్గొనడం జరిగింది.

సమాజాన్ని మేల్కొల్పే మరిన్ని గీతాలు రావాలి

రిమ్స్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏడుకొండలు

విశాలాంధ్ర-ఒంగోలు : ఇటీవల కలకత్తాలో జరిగిన సంఘటన నేపథ్యంలో రూపొందించిన వైద్యాలయమా మగ మృగాలమయమ గీతం రిమ్స్ మెడికల్ కళాశాలలో ఆవిష్కరణ ఆడపిల్లలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా విద్యార్థినిలు జరుగుతున్న పరిణామాల పట్ల జాగ్రత్తగా ఉండాలని రిమ్స్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏడుకొండలు అన్నారు. ఇటీవల కలకత్తాలో జరిగిన యువ వైద్యురాలుపై జరిగిన అత్యాచారం హత్యపై ప్రముఖ రచయిత్రి నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి రచించిన గీతాన్ని ప్రజా గాయకుడు నూక తోటి శరత్ బాబు పాడిన వైద్యాలయమా మగ మృగాలమయమ దృశ్య గీతాన్ని ఒంగోలు మెడికల్ కళాశాల లెక్చర్ గ్యాలరీలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ తిరుమలరావు సంధానకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యార్థిని లు విద్యార్థులు చదువుతోపాటు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని ఉండాలని పేర్కొన్నారు. ప్రస్తుతంజరుగుతున్న పరిణామాలు ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయని,విద్యార్థులు విద్యార్థినిల పట్ల సోదర భావంతో మెలగాలని పేర్కొన్నారు. మత్తు పదార్థాలు మద్యానికి దూరంగా ఉండాలని వాటి వల్ల నగం అనర్థాలు.గతం కంటే ఇప్పుడు స్వేచ్ఛ స్వతంత్రాలు ఎక్కువయ్యాయని, స్వేచ్ఛకు హద్దులుదాటితే వాటి పరిణామాలు దారుణంగా ఉంటాయని చెప్పారు. సంగీత దర్శకత్వం వహించిన వెస్లీ ఎడిటర్ షాన్ ఆయన అభినందించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శిడాక్టర్ జాలాది మణిబాబు, నరసం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు తేళ్ల అరుణ, మాజీ ఎంపీపీ నాళం నరసమ్మ ఎడిటర్ షాన్ తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ ఆస్తులను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-వెలిగండ్ల :

మండలంలోని గోకులం గ్రామస్తులు ఎస్ చిన్న మస్తాన్‌రెడ్డి ఎం. శ్రీకాంత్, శ్రీనివాసులు వీరయ్య మద్దిరాల రమణయ్యలు ఎమ్మార్వోకి అగ్రిగోల్డ్ భూమి ఆక్రమణదారులపై ఫిర్యాదు చేశారు. ఆక్రమించిన రెవెన్యూ మొగులూరు గ్రామంలో సర్వేనెంబర్ 334/1లో10.31 సెంట్లు, 334/2లో 0.27సెంట్లు, 335/1నందు 30.60 య.సెంట్లు, 335/2లో8.42సెంట్లు, 336 నందు 14.09 సెంట్ల నందు 54.12 సెంట్లు మొత్తం విస్తీర్ణాన్ని బత్తుల వెంకటేశ్వర్ రెడ్డి, బత్తుల కృష్ణారెడ్డి, బత్తుల సంజీవరెడ్డి, నల్లపు రామయ్య, నల్లపు సుబ్బారెడ్డి అనువారు మొగులూరు గ్రామంలోని అగ్రిగోల్డ్ పొలాలను ఏదేచ్ఛగా ఆక్రమించి వ్యవసాయ భూమిగా మార్చుకొని సాగు చేస్తున్నారు. అగ్రిగోల్డ్ సంస్థ పండించిన జామాయిల్ కర్ర సుమారుగా 250 టన్నులు కలపను అన్ని సొమ్ము చేసుకున్నారని ఎమ్మార్వో సువర్ణకి అర్జీ అందజేశారు. దర్యాప్తు చేసి ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో సువర్ణ తెలిపారు.

స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి

- ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ
- యువ ఈవెంట్ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : యువత స్వయం ఉపాధి మార్గాలు ఎంచుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. బాపట్ల పట్టణంలోని సూర్యలంక రోడ్‌లో యువ ఈవెంట్ గ్రూప్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే వేగేశన రిబన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వేగేశన మాట్లాడుతూ బాపట్ల జిల్లా కేంద్రంలో ఈవెంట్స్ నిర్వహణకు యువత ముందుకు రావటం శుభపరిణామం అన్నారు. హైదరాబాద్, చెన్నై ప్రధాన నగరాల్లో ఉండే ఈవెంట్స్ మన బాపట్లలో అందుబాటులో ఉండటం సంతోషం అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని తెలిపారు. నిర్వాహకులు యువ మస్తాన్, యంపరాల జగదీష్‌లకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపారంలో నిజాయితీగా చేస్తూ, మంచి పేరు తెచ్చుకుంటూ మరింతగా అభివృద్ధి లోకి రావాలని చెప్పారు. గంటా నవీన్, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

రోడ్లపై ఆవుల సంచారం... ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు

- ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్న ఆవులు
- విచ్చలవిడిగా వీధి కుక్కలు.. పిచ్చి కుక్కలు స్వైరవిహారం
- కుక్కల కాటుకు బెంబేలెత్తు తున్న బాధితులు
- ప్రతి కౌన్సిల్ మీటింగ్‌లో గళమెత్తుతున్న కౌన్సిలర్లు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు పాలకులు
- ఆవులను గోశాలకు తరలించి కుక్కలకు ఆపరేషన్లు చేయిస్తాం : కమిషనర్

విశాలాంధ్ర - రేపల్లె : : పట్టణంలో వాహనదారులకు, చిరు వ్యాపారులకు, స్కూల్స్ కాలేజీ బస్సులు ప్రధాన వీధులలో వాహన రాకపోకలు వెళ్లే సమయంలో ప్రతి రోజూ ఆవుల సమస్య వేదిస్తోందని పట్టణ ప్రజలు గగ్గోలు పెడుతు న్నారు. రోడ్డు మధ్యలో తిష్టవేసి వచ్చేపోయే వాహనాలకు ఇబ్బంది కరంగా మారాయి. గంటల తరబడి రోడ్లపై ఇవి నిలబడడం, పడుకోవడం వలన వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడు తుంది. అలాగే పట్టణంలోని పలు వీధుల్లో వీధి కుక్కలు, పిచ్చి కుక్కలతో సమూ హంగా కలసి వాహనదారుల వెంట పడుతూ హడాలెత్తిస్తున్నాయి. బాట సార్లు సంచులు, క్యానులతో, కనపడి ఎదురైతే చాలు వారి వెంటపడి ముచ్చుమటలు పట్టిస్తున్నాయి. స్థానిక ఇసుకపల్లి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఏడిబి) సమీపంలో బ్యాంకులకు వ్యవసాయ రుణాల కోసం వచ్చే పోయే రైతులు, బ్యాంకు ఖాతాదారులు, బ్యాంకు సిబ్బందితో నిత్యం రద్దీగా ఉండే ఈ బ్యాంక్ వద్ద కుక్కలు మనుషుల పైకి ఎగబడుతూ భయబ్రాంతులకు గురి చేస్తున్నాయని బ్యాంకు ఖాతాదారులు, బ్యాంకు సిబ్బంది వెల్లడిస్తున్నారు. కొంత మంది కుక్క కాటుకు గురవుతూ ఏమి జరుగుతుందోనని భయ పడుతూ హాస్పటల్ చుట్టూ తిరు గుతూ వైద్యం చేయించుకుంటు న్నారు. ప్రతి నెల ప్రతి కౌన్సిల్ సమావేశంలో సంబం ధిత మున్సిపల్ కౌన్సిలర్లు పట్టణ ప్రజల ఫిర్యాదుల మేరకు కౌన్సిల్ సమావేశ ంలో ప్రస్తావిస్తున్నప్పటికీని కార్యచరణ దాల్చటం లేదని పలు వార్డుల కౌన్సిలర్లు విచారం వ్యక్తం చేస్తు న్నారు. కుక్కలను నిర్మూ లించి, ఆవులను గోశాలకు నుంచి ప్రజల జీవన విధానానికి, పట్టణ ప్రశాంత వాతావరణానికి తోడ్పడాలని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయం పై మున్సిపల్ కమీషనర్ శేషాద్రిని వివరణ కోరగా ఆవులను ఆవుల యజమానులు తక్షణమే స్పందించి ఆవులను తీసుకు వెళ్లాలని లేకుంటే ఆవు లను పోలీసుల సమక్షంలో గోశాలలకు కానీ లేదా ఇతర కాళీ స్థలాలను గుర్తించి వాటిని తరలింపు చేసే కార్యక్రమం చేపడతా మని రేపల్లె మున్సిపల్ కమిషనర్ శేషాద్రి తెలిపారు. కుక్కలను పట్టుకుని ఆపరేషన్ చేయిస్తామని తెలిపారు.

అమర జవాన్ రజ్జుబాష కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : అమర జవాన్ రజ్జు భాషా కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని మాజీ సైనికుడు కొలసాని వేణు ఆయన మిత్ర బృందం అందించటం శుభ పరిణామం అని మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్య క్షులు తాండ్ర సాంబశివరావు తెలిపారు. బాపట్ల పట్టణానికి చెందిన అమర సైనికుడు రజ్జు భాషా కుటుం బాన్ని ఆర్థికంగా ఆదుకోవటానికి రజ్జు భాషా చిన్ననాటి స్నేహితుడు మాజీ సైనిక సంక్షేమ సంఘం సభ్యుడు కొలసాని వేణు, సైన్యంలో గల తన మిత్ర బృందంతో కలిసి రూ. 50,000 ఆర్థిక సహాయం రజ్జు భాషా కుటుంబ సభ్యులకు అంద జేశారు. అమర జవాన్ రజ్జు భాషా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మానవత్వంతో స్నేహ ధర్మాన్ని పాటిస్తూ తమ కుటుంబానికి ఇంత పెద్ద ఎత్తున ఆర్థిక సహాయాన్ని అందించిన మాజీ సైనికుడు కొలసాని వేణు వారి మిత్ర బృందానికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. రజ్జు భాషా కుటుంబ సభ్యులకు ఎలాంటి అవసరమున్న వేణుతో పాటు మాజీ సైనిక సంక్షేమ సంఘం అండగా ఉంటుందన్నారు. సీనియర్ మాజీ సైని కులు కొలసాని వెంకటరావు, అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషరెడ్డి, సెక్రటరీ సయ్యద్ అఖిల్, ట్రెజరర్ పువ్వాడ యల్లమంద పాల్గొన్నారు.

14న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

- రేపల్లె కోర్టు సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 14వ తేదీ జాతీయ లోక్‌అదాలత్ రేపల్లె న్యాయ స్థానం నందు జరుగుతుందని రేపల్లె మండల న్యాయ సేవ కమిటీ ఛైర్మన్ రేపల్లె కోర్టు సీనియర్ సివిల్ జడ్జి టి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ అదాలత్ నందు సివిల్, క్రిమినల్, ప్రీ లిటిగేషన్, బ్యాంక్, రెవిన్యూ, మున్సిపల్, భార్యాభర్తల మధ్య వివాదాలు, భూ వివాదాలు, వంటి కేసులు సత్వరం పరిష్కరించి కక్షిదారులకు అప్పటికప్పుడే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు. కావున రేపల్లె, నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి, భట్టిప్రోలు, మండలాల పరిధిలోని కక్షిదారులు లోక్ అదాలత్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని న్యాయమూర్తి కోరారు.

కమిషనర్ నిర్మల్ కుమార్ ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పట్టణంలోని 34వ వార్డు దర్శి మస్తాన్ నగర్ జరుగు తున్న కృష్ణాష్టమి వేడుక లులో బాపట్ల మున్సిపల్ కమిషనర్ నిర్మల్‌కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పట్టణ ప్రజలంతా సుభిక్షంగా సంతోషంగా ఉండాలని భగంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. వేడుకల సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

అనాధ వృద్ధుడుకి అంత్యక్రియలు

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె ప్రభుత్వ వైద్యశాల లోపల కాంపౌండ్ వాల్ ప్రక్కన గుర్తు తెలియని సుమారు (70) ఏళ్లు వయస్సు గల పురుష వృద్ధుడు ఆదివారం సాయంత్రం మృతి చెందారు. ఈ నేపథ్యంలో రేపల్లె టౌన్ సీఐ మల్లికార్జునరావు మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందిన వృద్ధుడి శవాన్ని ఏసీ బాక్సులో ఉంచామని, వృద్ధుని కోసం ఎవరైనా బంధువులు, శ్రేయోభిలాషులు వస్తారని ఎదురుచూసిన తరుణంలో ఎవరు రాని పక్షంలో రేపల్లె మున్సిపల్ కమిషనర్ సహకారంతో వృద్ధుని శవాన్ని స్థానిక బెరల్ గ్రౌండ్లో ఖననం చేసినట్లు సీఐ తెలిపారు.

కృష్ణాష్టమి వేడుకలలో రాజకీయ ప్రముఖులు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పట్టణంలోని దర్శి పెద మస్తాన్ నగర్‌లో జరుగుతున్న కృష్ణాష్టమి వేడుకలలో బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణుని దేవాలయం ఆవరణలో ప్రత్యేకంగా పూజలు చేసి ప్రసాదాలు అందజేశారు. శ్రీశ్రీశ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి దేవస్థానం వద్ద కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీనారాయణ, జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ, మందపాటి ఆంద్రేయ, ఇసగంటి గాంధీ తెలుగుదేశం జనసేన బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌కు రూ.10 వేలు విరాళం

విశాలాంధ్ర - అద్దంకి : పేదల ఆకలి తీర్చేందుకు అద్దంకిలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌కు మండలం లోని తిమ్మారెడ్డి పాలెం గ్రామానికి చెందిన గాలి నారాయణ మంగళవారం పదివేల రూపాయల విరాళాన్ని మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణకు అందజేశారు.

అగ్నిప్రమాద బాధితులకు వెంకటనారాయణ చేయూత

విశాలాంధ్ర - కర్లపాలెం : కర్లపాలెం పంచాయితీ లంక కాలువ కట్టపై సోమవారం విద్యుత్తు షార్టు సర్క్యూట్ కారణంగా 9 గృహాలు దగ్ధమైయ్యాయి. ఈ నేపథ్య ంలో బాధిత కుటుంబాలకు ప్రముఖ ఆక్వా వ్యాపారవేత్త నాయుడు వెంకట నారాయణ ఒకొక్కరికి రూ.10 వేలు చొప్పున 90 వేలు అందజేశారు.

అక్రమ లేఅవుట్‌పై అధికారుల కొరడా

విశాలాంధ్ర - కర్లపాలెం : ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా వేసిన లేఅవుట్‌లపై అధికారులు కొరడా ఝులిపిస్తున్నారు. కర్లపాలెం మండలంలోని దమ్మనవారిపాలెం వేసిన వేంచర్ అక్రమ లేఅవుట్ అంటూ అధికారులు మంగళవారం ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. పంచాయితీ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా వెంచర్ వేశారని అందుకే ఫ్లెక్సీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అమాయకులను ఎంచుకొని అనుమతులు ఉన్నాయి అంటూ ఇప్పటికే పలువురికి ప్లాట్లను నిర్వాహకులు అమ్ముకున్నారు. కొనుగోలు దారులు పంచాయితీ వేసిన ఫ్లెక్సీ తో లబోదిబో అంటూ దిగాలు చెందుతున్నారు. కొంతమంది రియల్టర్లు పేదల అవసరాలు ఆసరాగా చేసుకుని కోట్లలో సొమ్ము చేసుకున్న పరిస్థితులు ఈ మధ్యకాలంలో కర్లపాలెం మండలంలో ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి. అధికారులు అక్రమ వెంచర్లపై కఠినంగా వ్యవహరిస్తారా.. డబ్బుకు ఆశపడి ప్లేటు పిరాయిస్తారా అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

దాసరి స్వతంత్ర ప్రసాద్ సేవలు మరువరానివి

- మహిళా యునెస్కో క్లబ్ కన్వీనర్ దాసరి ఝాన్సీ లక్ష్మి

విశాలాంధ్ర - రేపల్లె : ప్రముఖ విద్యావేత్త లయన్ దాసరి స్వతంత్ర ప్రసాద్ 5వ వర్ధంతి సందర్భంగా మంగళవారం రేపల్లె పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న 15 మంది సిబ్బందికి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని రేపల్లె మదర్ తెరిసా మహిళా యునెస్కో క్లబ్ కన్వీనర్ దాసరి ఝాన్సీ లక్ష్మి తెలిపారు. దాసరి స్వతంత్ర ప్రసాద్ మాస్టర్ విద్యారంగంలోనే కాకుండా సేవా రంగంలో పలు సేవలు అందించి ప్రజల ఆదరణ అభిమానాన్ని పొందారని, విద్యారంగంలో తండ్రి దాసరి పరిపూర్ణయ్య అడుగుజాడల్లో నడిచి విద్యారంగానికి ఆయన చేసిన సేవలను తనయుడిగా స్వతంత్ర ప్రసాద్ నెరవేర్చారని ఆమె కొనియాడారు. అంతేకాకుండా స్వతంత్ర ప్రసాద్ మాస్టర్ బాల్ బ్యాడ్మింటన్‌లో రాష్ట్ర క్రీడాకారుడుగా గుర్తింపు పొందాలని విద్యార్థులు క్రీడలలో రాణించాలని విద్యార్థులకు అనేక ఆటపాటలు నేర్పి వారి హృదయాలలో నిలిచారన్నారు. ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ప్రభుత్వ వైద్యశాలలోని పారిశుధ్య సిబ్బందికి దుప్పట్లు అందజేయడం జరిగిందని ఆమె తెలిపారు. మహిళా యునెస్కో క్లబ్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. మహిళా యునెస్కో క్లబ్ కన్వీనర్ దాసరి ఝాన్సీ లక్ష్మి, సభ్యులు ఆస్మా, కె శ్రీలక్ష్మి, డాక్టర్ పృథ్వితేజ, ఆస్పత్రి సిబ్బంది, నర్స్ ఝాన్సీలక్ష్మి, పాల్గొన్నారు.

ఫిట్ ఇండియా ప్రతిజ్ఞలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : క్రీడా సంబరాలలో భాగంగా చీరాలలోని పాఠశాలలు,కళాశాలలలో ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి కె.పాల్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని కళాశాలలు,పాఠశాలల్లో విద్యార్థులు 2000 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు.ఈ నెల 31వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఎం.డి గిరిషా ఆదేశాల మేరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు,వ్యాయామ ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి : మంత్రులు

విశాలాంధ్ర-మార్కాపురం : కూటమి ప్రభుత్వంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజనేయస్వామి తెలిపారు. మంగళవారం మార్కాపురం పట్టణంలోని మాధవీ గ్రాండ్ ఇన్లో ఏపీయూడబ్ల్యూజే విస్తృత స్థాయి సమావేశం జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎ సురేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భముగా వారు మాట్లాడుం మా జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ పాలసీ ఇచ్చే విషయం, అందరికీ అక్రిడేషన్లు, ఇళ్లస్థలాలు తదితర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామన్నారు. సమాజానికి ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య పాత్రికేయులు వారధిలాగా పనిచేయాల న్నారు. యాజమాన్యం వేరు, రిపోర్టర్లు వేరు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని, అబద్దాలను, ఊహలను వార్తలుగా ప్రచురించవద్దని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, పాత్రికేయులు మద్దతు ఇవ్వాలని మంత్రులు కోరారు. ప్రభుత్వం, జర్నలి స్టులు పనిచేసేది ప్రజలకోసమేనని సమన్వయంతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. ప్రజా సమస్యలను వెలుగు లోనికి తీసుకుని రావాలని వాటి పరిష్కారానికి తమ ప్రభు త్వం కృషిచేస్తుందన్నారు. అభివృద్ధి చేసే విషయంలో తాము ముందుంటామని అన్నారు. పాజిటీవ్ సమాచారాన్ని ప్రజలకు అందించే విషయంలో పాత్రికేయులు ముందుండాలని, ఏవైనా పాలనలో లోపాలుంటే తమ దృష్టికి తేవాలని కోరారు. జర్నలిస్టులకు అన్నీ విధాలుగా అండగా ఉండి

రక్షణ కల్పిస్తామని అన్నారు. మీడియాను గౌరవిస్తామని అన్నారు.. ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మాగుంట కుటుంబానికి జర్నలిస్టులకు మధ్య స్నేహ సంబంధమైన వాతావ రణం ఉందన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి తాము సహకరిస్తామని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు మాట్లాడు తూ గత ప్రభుత్వంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తీవ్రంగా ప్రయత్నించినా ప్రభుత్వం నుంచి సహకారం లేదన్నారు. 2014-19 మధ్య కాలంలో చంద్ర బాబునాయుడు పాత్రికేయులందరికీ అక్రిడేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, ఇన్సూరెన్స్ పాలసీలు అందించారని అన్నారు. తాను జగన్మోహన్రెడ్డిని కలిసినా హామీ ఇచ్చారే కానీ, అమలు చేయలేదని అన్నారు. ప్రస్తుతం ఉన్న సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని ఐవి సుబ్బారావు తెలిపారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై ఉన్న కేసులను ఎత్తివేయాలని వారి సంక్షేమానికి ప్రభుత్వం సహకరించాలని కోరారు. మొత్తం 12వేల మంది సభ్యత్వంలో ఏపీయూడ బ్ల్యూజే, ఐజయుకు అనుబంధంగా ఉండి జర్నలిస్టుల సంక్షేమం కోసం అనేక పోరాటాతంతంతలు చేసి విజయాలు సాధించామని అన్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లా డుతూ పాత్రికేయుల సంక్షేమానికి కృషిచేస్తాన ని అన్నారు. ఎమ్మెల్యే విజయకుమార్ మాట్లాడుతూ విభజన తరువాత మూడు విధ్వంసాలు జరిగాయని ఒకటి కరోనా, రెండు రాష్ట్ర విభజన, మూడు ఐదేళ్ల పాలన అన్నారు. ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ పాత్రికేయుల బాధ్యత చాలా గొప్పదని, అట్టడుగు వర్గాల వారి సమస్యలను వెలికితీయాలని అన్నారు. కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ మా అభివృద్ధిలో పాత్రికేయులు ప్రముఖపాత్ర పోషించాలని అన్నారు. చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య యాదవ్ మాట్లాడుతూ ఇష్టం వచ్చినట్లు వార్తలు రాయకుండా వాస్తవాలు రాయాలని సూచించారు. దామచర్ల సత్య మాట్లాడుతూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పాత్రికేయు లకు అండగా ఉంటామన్నారు. నూతన జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన ఎన్వీ రమణ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పర్యటించి పాత్రికేయుల సమస్యలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. కార్యదర్శి కనకయ్యతోపాటు సీనియర్ పాత్రికేయులు అల్లూరిరెడ్డి, సురేష్ రెడ్డి, వెంకటేశ్‌తోపాటు వివిధ పార్టీలకు చెందిన ఇమ్మడి కాశీనాద్, అందె నాసరయ్య, సోమయ్య, డీవీ కృష్ణారెడ్డి, శాసనాల వీరబ్రహ్మం, జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఆనంతరం మంత్రులను, ఎమ్మెల్యేలను, ప్రజా ప్రతినిధులను, పాత్రికేయులను సన్మానించారు. కార్యక్రమంలో టీడీపి, జనసేన, సీపీఐ, సీపీఎం, బీజేపీ తదితర పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఫౌండర్ చైర్మన్ మండాది శ్రీనివాసరెడ్డి వర్ధంతి

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక సుజాతనగర్ లోని అపెక్స్ హైస్కూల్ స్కూల్ ఫౌండర్ చైర్మన్ కీర్తిశేషులు మండాది శ్రీనివాస రెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి జనసేన నగర అధ్యక్షులు మరియు సమతా నగర్ కార్పొరేటర్ గౌరవనీయులు యం రమేష్ మెగాస్టార్ చిరంజీవి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అడుసుమల్లి వెంకట్రావు పాఠశాల కరస్పాం డెంట్ కే శివకోటిరెడ్డి జెసిఐ మాజీ జోన్ ప్రెసిడెంట్ యం శేఖర్ బాబు,జానుడి లిటరేచర్ అండ్ ఆర్ట్స్ డైరెక్టర్ గౌరవనీ యులు నూక తోటి రవికుమార్ పూలమాల వేసి అశ్రు నాయనాలతో పుష్పాంజలి ఘటించారు. ఇదే వేదికపై విద్యార్థి ఎన్నికలలో విజయం సాధించిన అభ్యర్థులచే ప్రమాణ స్వీకారం చేయించారు ప్రముఖులు మాట్లా డుతూ ఏ పాఠశాలలో లేనివిధంగా సాధారణ ఎన్నికలను తలపించే విధంగా విద్యార్థి ఎన్నికలను విజయం సాధించిన అభ్యర్థులచే ప్రమాణ స్వీకారం ఇంత ఘనంగా చేయడం ఇదే మొదటిసారి అని కొనియాడారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన రెజిలింగ్ ఛాంపియన్‌షిప్ లో గెలుపొందిన క్రీడాకారులను సన్మానించి గోల్డ్ సిల్వర్ బ్రాంజ్ మెడల్స్ ను సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలోని అపెక్స్ విద్యార్థులు ఎంతగానో ఎదురు చూస్తున్న ఎమ్మెస్సార్ లైబ్రరీ ప్రముఖులు ప్రారంభించారు. ఈ గ్రంథాలయంలో ఐఐటి జేఈఈ మెయిన్స్ నీట్ సివిల్ సర్వీసెస్ సైన్స్ అండ్ టెక్నాలజీకి సంబం ధించిన పుస్తకాలు రామాయణం మహాభారతం రాజ్యాం గానికి సంబంధించిన పుస్తకాలను ప్రముఖులు ప్రారం భించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

హెల్మెట్‌పై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని తాటిచెర్ల మోటు గ్రామ సమీపంలోని అమరావతి అనంతపురం జాతీయ రహదారిపై మంగళవారం గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య, ఎస్సై మధుసూదన్ రావు ఆధ్వర్యంలో హెల్మెట్ పై ద్విచక్ర వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా తాటిచెర్ల మోటు గ్రామ సమీపంలోని అమరావతి అనంతపురం జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పిస్తూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ సీఐ రామకోటయ్య, ఎస్సై మధుసూదన్ రావు ఆధ్వర్యంలో చేపట్టారు. అనంతరం ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సీఐ రామకోటయ్య సూచించారు. సుప్రీం కోర్ట్, ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సీఐ తెలిపారు. అలానే ద్విచక్ర వాహనదారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ హెల్మెట్ ధరించ కుండా వాహనాలు నడిపితే వారికి భారీ జరిమానాలు విధిస్తామని ద్విచక్ర వాహనదారులను హెచ్చరించారు.

భూ బాధితుల సదస్సును విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : రాష్ట్రవ్యాప్తంగా పేదల స్థలాలను భూ కబ్జాలు చేసిన నేపథ్యంలో భూ బాధితులకు న్యాయం చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 28వ తేదీన విజయవాడ లో నిర్వహించే భూ బాధితుల సదస్సును విజయవంతం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇళ్ల స్థలాలు లేని నిరు పేదలకు వెంటనే ఇళ్లస్థలం కేటాయించి పక్క గృహం నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు గ్రామ గ్రామాన నిత్యవసర సరుకుల ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని ప్రచార ఆందోళన

కార్యక్రమం నిర్వహించి, 6వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. రేషన్ కార్డు లేని నిరుపేదలకు వెంటనే రేషన్ కార్డు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ పాలకవర్గాల నిర్లక్ష్యం వలన పుల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును నత్తనగన పనులు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. గత ప్రభుత్వ ంలో వాగులు, వంకలు, స్మశాన వాటికలు, ప్రభుత్వ ఆస్తులను భూ కబ్జాదారులు కబ్జా చేసినప్పటికీ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆయన మండిపడ్డారు. అన్నమయ్య జిల్లాలో కలెక్టర్ కార్యాలయ స్థలాన్ని 13 ఎకరాలు ఆక్రమిం చేసుకు న్నారంటే వైసీపీ ప్రభుత్వం ఎంత విచ్చలవిడిగా భూకబ్జాలు చేసిందో అర్థమైంది అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

మా ఇళ్ళ మధ్య శవాలను పూడ్చొద్దు

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి మండలం పల్లామల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో తమ నివాసాల మధ్య శవాలను పూడ్చిపెట్టడం, దహనం చేయడం లాంటివి చేస్తున్నారని అలా మళ్లీ ఎస్సీ కాలనీ వాసులు నిరసన వ్యక్తం చేశారు. పల్లామల్లి గ్రామస్తులు పెద్ద ఎత్తున గుమిగూడి నివాసాల మధ్యన శవాలను పూడ్చిపెట్టడం, దహనం చేయడంలాంటి చర్యలను ఖండిం చారు. ఇలా తమ నివాసాల మధ్యన ఈ విధంగా చేస్తే తమ బిడ్డల భవిష్యత్తు ఏమి టని, జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్ కుమార్ ఈ విషయంలో కలగజేసుకొని తాము పడుతున్న ఈ ఇబ్బందులను పట్టించుకోవాలని కోరారు.

పంచాయతీ స్థలం ఆక్రమణ

- అడ్డుకున్న పంచాయతీ సిబ్బందిపై దౌర్జన్యం

విశాలాంధ్ర - వేటపాలెం : పంచాయితీ పరిధిలోని కాయల లోంప విన్నకోట మస్తాన్‌రావు ఇంటి ముందు రెండు పంచాయితీ గల్లీల మధ్య మలుపు ఖాళీ స్థలంను స్థానికులైన విన్నకోట భూలక్ష్మి, చుండూరి శంకర్,శీలం రాధలు ఆక్రమించి,మండపం పేరుతో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టారు. ఈ విషయమై ఆదివారం స్థానికులు పంచాయితీ కార్యదర్శికి ఫిర్యాదు చేయడంతో అనుమతులు లేవని,పండుగల సమయంలో తాత్కాలికంగా కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి అనుమతి పొంది, వేడుకలు నిర్వహించుకోవాలని,అక్రమ నిర్మాణం చేయవద్దని చెప్పడం జరిగింది. ప్రస్తుతం పంచాయితీ కార్యదర్శులు బదిలీలవ్యవహారంలో నిమగ్నమై వున్న సమయంలో, ఆర్.సి.సి. పిల్లర్స్‌తో పక్కా నిర్మాణం చేపట్టారు.నిలదీసిన స్థానికులను అసభ్యకరంగా దూషిస్తూ మా వెనుక ఎమ్మెల్యే కొండయ్య వున్నాడని దిక్కున్న చోట చెప్పుకోమని బెదిరించారు.ప్రస్తుతం నిర్మాణం చేస్తున్న చోట పంచాయితీ వారు ఏర్పాటు చేసిన మంచినీటి కుళాయి కూడా వున్నది. స్థానిక కుటుంబాలు పంచాయితీ మంచినీటి సౌకర్యాన్ని వినియోగిం చుకుంటు న్నారు. ఈ నిర్మాణం వలన మంచినీటి కుళాయి వద్ద,రెండు పంచాయితీ గల్లీలు ఇరుకుగా మారి కనీసం పంచాయితీ పారిశుధ్యం పనులకు వియోగించే ట్రాక్టర్ లాంటి వాహనాలు వీధిలోకి రావడానికి అడ్డంకులుగా మారే సమస్య వున్నది.ఈ విషయాన్ని స్థానికులు ఆన్లైన్ ద్వారా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసినారు.మంగళవారం రోజు సాయంత్రం మంచినీళ్లు కొళాయినీ సైతం ధ్వంసం చేసి నిర్మాణ పనులను కొనసాగిస్తున్న సమయంలో వేటపాలెం పంచాయతీ సిబ్బంది వచ్చి ఇది ప్రభుత్వ స్థలమని బోర్డు పెట్టే ప్రయత్నం చేయగా వారిపై దౌర్జన్యానికి దిగినారు.స్థానికులు పంచాయితీ కార్యదర్శి, రెవిన్యూ డివిజనల్ అధికారికి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చినప్పటికీ నిర్మాణ పనులు కొనసాగుతూ గమనార్హం.అధికార పార్టీ పేరు చెప్పుకొని పంచాయితీ గల్లీలను సైతం ఆక్రమించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పెద్దమ్మ తల్లికి ఉత్సవం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలం లోని కాట్రగుంటలో కొలువైన పెద్దమ్మ తల్లి కి గ్రామస్తులు ఉత్సవ నిర్వహిం చారు. గ్రామస్తులు మేళతాళాలు తో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి పూజలు చేశారు. వర్షాలు కురిసి, పంటలు పండి అందరు సుఖసంతోషాలతో ఉండాలని పెద్దమ్మ తల్లికి మొక్కుకున్నారు. మహిళలు బోనాలతో వచ్చి పెద్దమ్మ తల్లికి నైవేద్యాలు సమర్పించారు.

కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఫోక్సో కేసు నమోదు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని మారెళ్ళ పంచాయతీ పరిధిలోని గంగన పాలెం గ్రామానికి చెందిన శ్రీరామ్ జాన్ హైడ్(అలియాస్ చెర్రీ) పై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై వై నాగరాజు మంగళవారం తెలిపారు. మారెళ్ళ గ్రామానికి చెందిన మైనర్ బాలికను నమ్మించి మోసం చేసి గర్భవతిని చేశాడని బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

గోమాతకు అంతిమ సంస్కారం

విశాలాంధ్ర-చీరాల రూరల్ : సోమవారం చీరాల ముంతా వారి కూడలిలోని రిలయన్స్ డిజిటల్ ఎదురుగా రోడ్డు పక్కన సేద తీరుతున్న గోమాత యాక్సిడెంట్‌లో గాయ పడింది.విషయం తెలిసిన వెంటనే చీరాల గోపరిరక్షణ సమితి సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా అప్పటికే గోవు మృతి చెందింది.ఈ సందర్భంగా గోపరిరక్షణ సమితి సభ్యులు బాలాజీ మాట్లాడుతూ గోయజమానులు తమ గోవులను పోషించుకునే క్రమంలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.చీరాల మున్సిపాలిటీ అధికారులు గోసంరక్షణ కోసం తగు చర్యలు తీసుకోవాలని, అనాధ గోవులకు వసతి కల్పించాలని కోరారు.విషయం మునిసిపల్ కమిషనర్ కె.చక్రవర్తి దృష్టికి వెళ్లగా చీరాల మున్సిపాలిటీ సిబ్బందిని పంపి అంతిమ సంస్కారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజలు,గోపరిరక్షణ సమితి సభ్యులు కళ్యాణ్,వేణు,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశానికి... దద్దాల

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని నారాయణ పల్లి గ్రామానికి చెందిన కేతన బోయిన కాశయ్య నూతన గృహప్రవేశం సందర్భంగా ఏర్పాటుచేసిన సత్యనారాయణ వ్రతం కార్యక్రమానికి పాల్గొన్న కనిగిరి వైసీపీ ఇన్చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులు రెడ్డి,మండల బీసీ నాయకులు మద్ది తిరుపతయ్య,గాయం వినయ్ కుమార్ రెడ్డి,సర్పంచ్ సానికొమ్ము మధుసూదన్ రెడ్డి, చింతం శ్రీను,సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనంపై హెల్మెట్ తప్పనిసరి

విశాలాంధ్ర-త్రిపురాంతకం : ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తికి హెల్మెట్ తప్పని సరి త్రిపురాంతకం యస్ఐ శివ బసవరాజు అన్నారు. మండల కేంద్రంలో మంగళ వారం హెల్మెట్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యస్ఐ తమ సిబ్బందితో పాటు హెచ్‌పి పెట్రోల్ బంక్ వద్ద నుండి యర్ర గొండపాలెం సెంటర్ వరకు హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లో వాహన చోదకుల అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ వుంటే ప్రాణాలకు రక్షణ అన్నారు. అతి వేగంగా వెళ్లడం వలన ప్రాణా పాయం వుందన్నారు. పోలీస్ సిబ్బంది,మండల ప్రజలు వున్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - బాపట్ల : కర్లపాలెంలో అగ్నిప్రమాదానికి గురైన బాధితులకు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చల్లా రామయ్య భరోసా కల్పిస్తూ ఆర్థిక సాయం అందజేశారు. చల్లా రామయ్య విలేఖరులతో మాట్లాడుతూ అగ్ని ప్రమాదం జరిగిన 9 మంది బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం వెంటనే వారికి పక్కా ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని కోరారు. అలాగే ప్రభుత్వ అధికారులు కరెంటు ఏఈ, డీఈలు ఇప్పటికీ ఈ అగ్నిప్రమాదం సంభవించిన వెదుళ్ళపల్లి కొల్లా వెంకయ్యకాలనీలో, కర్లపాలెంలో, చందోలులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం జరిగిందని బాధితులు తెలుపుతున్నారని, ఇలాంటి ఘటనలు మళ్ళీ జరుగకుండా ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కర్లపాలెం వైసీపీ నాయకులు పఠాన్ షంషేర్, అంజి, విష్ణుమ పాల్గొన్నారు.

చోరీ కేసులు చేధించిన సిబ్బందికి ఎస్పీ అభినందనలు

విశాలాంధ్ర-బాపట్ల : ఇటీవల కాలంలో జిల్లాలో దేవాలయ హుండీ, ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులను ఛేదించి ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేసి 6.7 కేజీల వెండి, 10 ద్విచక్ర వాహనాలను రికవరీ చెయ్యడంలో విశేష కృషి చేసిన సీసీఎస్ డీఎస్పీ పి.జగదీష్ నాయక్, సిసిఎస్ సీఐ పి.ప్రేమయ్య, ఐటీ కోర్ ఎస్.ఐ నాయబ్ రసూల్, చుండూరు పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏ.ఎస్.ఐ రాజ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ టి.సూర్య ప్రకాష్, సీసీఎస్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ పి.వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్‌లు కె.చిరంజీవి, సిహెచ్.నవీన్, బి.వాసు, ఎస్.కోటేశ్వర రెడ్డి, ఐటీ కోర్ కానిస్టేబుల్ కె.రాములను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి నగదు బహుమతిని, ప్రశంసా పత్రాలను అందజేశారు.

ముగిసిన డేవిడ్ రాజు అంత్యక్రియలు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మాజీ ఎమ్మెల్యే, టీడీపీ మాజీ జిల్లా అధ్యక్షుడు పాలపర్తి డేవిడ్ రాజు అంత్యక్రియలు మంగళవారం సాయంత్రం ఆయన స్వగ్రామం మట్టిగుంటలో ఘనంగా ముగిశాయి. కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ హాజరై ఆయన పాడె మోశారు. అదేవిధంగా రాష్ట్ర మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, మాజీ ఎమ్మెల్యే కరణం బలరాం కృష్ణ మూర్తిలు కూడా డేవిడ్ రాజు అంతిమయాత్రలో పాల్గొన్నారు. అనంతరం ఆయన కుమారుడు విజేష్ రాజ్ తోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాకుమాను రాజశేఖర్, పిల్లిమాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధమైన సంఘటన మండలంలోని చందోలు గ్రామంలో మంగళవారం జరిగింది. విషయం తెలుసుకున్న మండల తహసీల్దార్ మెహర్ కుమార్ చౌదరితో కలిసి టీడీపీ మండల కన్వీనర్ అఫ్జల్ సంఘటన స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.అధైర్య పడొద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున బియ్యం తోపాటు కుటుంబానికి రూ.5 వేలు తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు.అలాగే టీడీపీ మండల కన్వీనర్ అఫ్జల్ తన సొంత ఖర్చులతో కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.వారి వెంట టీడీపీ నాయకులు,కార్యకర్తలు,వీఆర్వో అరుణ తదితరులు పాల్గొన్నారు.

కుందేరు వాగుపై వంతెన నిర్మాణంకు చర్యలు

– జిల్లా కలెక్టర్ వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : కుందేరు వాగుపై వంతెన నిర్మాణం కొరకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బాపట్ల మండలం కావూరివారిపాలెం వద్ద కుందేరు వాగుపై ఉన్న బ్రిడ్జి శిథిలావస్థకు చేరడంతో జిల్లా కలెక్టర్ వెంకటమురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ కలిసి పరిశీలించారు. అనంతరం రాయల్ మెరైన్ రొయ్యల ఫ్యాక్టరీని పరిశీలించారు. అక్కడ నుంచి ఎగుమతి అవుతున్న రొయ్యల సరుకు వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది భద్రత ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. కావూరి వారిపాలెం ప్రజలకు అవసరమైన బ్రిడ్జి నిర్మించడానికి అన్ని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. 118 సర్వే నెంబర్ లోని భూమిలో బ్రిడ్జి ఉండడంపై ఆరా తీశారు. బ్రిడ్జి శిథిలా వస్థకు చేరడంతో దానిని తొలగించి అదే ప్రాంతంలో నూతనంగా బ్రిడ్జి నిర్మించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. రూ. ఐదు కోట్ల నిధులతో ప్రాథమికంగా అంచనాలు వేసి ప్రభుత్వానికి నివేదించామన్నారు. ఆర్ అండ్ బి ఆధీనంలో బ్రిడ్జి నిర్మించాల్సి ఉందన్నారు. కుందేరు వాగు ఆక్రమణలకు గురి కావడం, వాగు భూమిలోనే కొందరు వ్యక్తులు పంటలు సాగు చేయడంపై కలెక్టర్ ఆరా తీశారు. వాగు పరివాహక ప్రాంతం ఆక్రమణలకు గురిగాకుండా సర్వే చేసి సరిహద్దు రాళ్లు వేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.ఆయన వెంట ఆర్డీవో జి రవీందర్, జలవనరుల శాఖ ఈఈ మురళికృష్ణ, డిఇ సుబ్బారావు, తదితరులు ఉన్నారు.

జాతీయ నేత్రదాన పక్షోత్సవాల బ్యానర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - బాపట్ల : 39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సంబంధించిన బ్యానర్,నేత్రదాన ప్రతిజ్ఞ పత్రం, నేత్రదాన అవగాహన పత్రం మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి చేతులపై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మరణానంతరం నేత్రదానానికి ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. నేత్రదానం చేయండి చిరంజీవులు కండి,కంటికి కన్ను మీ సంకల్పం, కావాలి నేత్రదానం మనందరికీ ఆదర్శం,ఒకరి నేత్రదానం వల్ల ఇద్దరి జీవితాలలో వెలుగు నింపవచ్చు ప్రతి ఒక్కరు వారి కళ్ళను సంరక్షించుకొంటూ ఎప్పటికప్పుడు కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య అధికారిని డాక్టర్ విజయమ్మ,జిల్లా లెప్రసీ అధికారిని డాక్టర్ రమాదేవి,జిల్లా ఇతర అధికారులు పాల్గొన్నారు.

కెల్లంపల్లి ఉపాధి హామీ అవినీతిపై విచారణ

విశాలాంధ్ర-మద్దిపూడి : మద్దిపూడి మండలంలోని కెల్లంపల్లి గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం పనుల్లో ఫేక్ మాస్టర్ల ద్వారా అవినీతి అక్రమాలు చోటుచేసుకున్నాయని అధికారులకు వచ్చిన ఫిర్యాదు మేరకు ఏపీ డి వెంకటస్వామి మంగళవారం గ్రామానికి వచ్చి ఉపాధి హామీ పథకం కూలీలను విచారించారు. కాగా గ్రామానికి చెందిన తమ్మిశెట్టి శ్రీనివాసులు జిల్లా కలెక్టరుకు గతంలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసరిస్తూ డ్వామా పిడి అనుమతితో కూలీలను విచారించారు. ఒంగోలు క్లస్టర్ ఏపీడీ పాలేటి వెంకటస్వామి విచారించారు. కెల్లంపల్లి దొరసానమ్మ చెరువులో మంగళవారం సుమారుగా 400 మందికి పైగా కూలీలు పనులు చేస్తున్న సమయంలో ఫేక్ మాస్టర్ల వివరాలను స్వయంగా కూలీలను అడిగి వాస్తవాలను తెలుసుకు న్నామని తెలియజేశారు. సుమారుగా 200 మందికి పైగా పనులకు రాకుండా నాలుగు ఐదు సంవత్స రాల పాటు మాస్టర్ల వేసి నగదును డ్రా చేసుకు న్నారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలి పారు. మా దగ్గర ఉన్న జాబితా ప్రకారం ఫిర్యా దులో పేర్కొన్న ఫేక్ మాస్టర్ల వివరాలను ఒక్కొక్కరిని స్వయంగా కూలీలను అడుగుతూ పేర్లు గుర్తించడం జరిగిందని తెలిపారు. అయితే ఫిర్యా దులో పేర్కొన్న వ్యక్తులకి రికార్డుల ఆధారంగా నగదు అందాయా లేదా అన్నది రెండు మూడు రోజుల్లో ఎఫ్ టి ఓ రికార్డులను పరిశీలించిన పిమ్మట వాస్తవాలను తెలుసుకునేందుకు సంబంధిత రికార్డులను ఆఫీసుకు తీసుకురావాలని ఏపీవో, ఈసీ,టి ఏ లను ఆదేశించామని తెలిపారు. రికార్డులు ఎంక్వైరీ పూర్తి అయ్యాక డ్వామా పిడికి రిపోర్ట్ చేస్తానని ఒంగోలు క్లస్టర్ ఏపీడీ పాలేటి వెంకట స్వామి తెలిపారు. ఆయన వెంట ఏపీవో, టెక్నికల్ అసిస్టెంట్లు ఎన్.ఆర్.ఇ.జి. ఎస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

వంకాయలపాడులో డెంగ్యూ మరణాలు లేవు

విశాలాంధ్ర - పర్చూరు : ఇంకొల్లు మండలం వంకాయలపాడు గ్రామంలో ఇటీవల సంభవించిన బేతపూడి మరియమ్మ (46) అనే మహిళ మరణానికి అనేక ఇతర కారణాలు ఉన్నాయని ఇంకొల్లు మండల వైద్యాధికారి బీవి కోటేశ్వరరావు, వైద్యాధికారిణి అంజలీ తెలియజేశారు. మంగళవారం వంకాయలపాడు గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోటేశ్వరరావు, డాక్టర్ అంజలి మాట్లాడుతూ గ్రామంలో వైరల్ ఫీవర్,సీజనల్‌గా వచ్చే వ్యాధులని తెలిపారు.గ్రామంలోని మురుగు కాలువలు శుభ్రపరచి వాటిలో ఫినాయిల్,బ్లీచింగ్ చల్లించడం ద్వారా దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని,అదేవిధంగా డెంగ్యూ వ్యాధి నిర్ధారణకు ఉపయోగించే రాపిడ్ టెస్ట్ కిట్లు వైద్య సిబ్బంది వద్ద ఉన్నాయని జ్వర పిడుతులను వైద్య పరీక్షలు జరిపి నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, వైద్య సిబ్బంది అన్నివేళలా అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు.